క్లుప్తంగా

వాసవీ క్లబ్ జోన్ చైర్మన్‌గా లక్ష్మీనర్సింహారావు



నేరేడుచర్ల : వాసవీ క్లబ్ జోన్ చైర్మన్‌గా నేరేడుచర్ల పట్టణానికి చెందిన గెల్లి లక్ష్మీనర్సింహారావు నియమితులయ్యారు. గతంలో లక్ష్మీనర్సింహారావు నేరేడుచర్ల వాసవీ క్లబ్ చైర్మన్‌గా పని చేశారు. ఆయన నియామకం పట్ల పలువురు నేరేడుచర్ల ఆర్య వైశ్య సంఘం సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

సావిత్రిబాయి పూలేకు నివాళి



సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాల వేస్తున్న మహిళా సమాఖ్య నాయకులు

చిలుకూరు : మండల కేంద్రంలో బుధవారం మహిళా సమాఖ్య సంఘం (సీపీఐ అనుబంధ సంఘం) ఆధ్వర్యంలో సంఘ సేవకురాలు సావిత్రి బాయి పూలే జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్ర పటానికి పూలమాల వేసి నివాళుల ర్పించారు. కార్యక్రమంలో మహిళా సమాఖ్య మండల కార్యదర్శి సాతులూరి అలివేలు, మహిళలు దొడ్డా సీతమ్మ, బేగం, పార్వతమ్మ, కౌసల్య తదితరులు పాల్గొన్నారు.

సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు ప్రభుత్వ స్థలం పరిశీలన

నడిగూడెం : మండలంలోని నారాయణపురం వద్ద సోలార్ ప్లాంట్ ఏర్పాటు కోసం నాలుగు ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని బుధవారం కోదాడ ఆర్డీఓ సూర్యనారాయణ పరిశీలించారు. ఆయన వెంట ఇన్‌చార్జ్ తహసీల్దార్ రామకృష్ణా రెడ్డి, ఆర్‌ఐ గోపాలకృష్ణ, సర్వేయర్ ఉన్నారు.

గుడిబండలో ముగిసిన ఉర్సు



వేడుకల్లో పాల్గొన్న నాయకులు

కోదాడరూరల్ : మండలంలోని గుడిబండలో దక్షిణ భారత అజ్మీర్‌గా పేరుగాంచిన హజ్రత్ ఖాజా గరీబ్ నవాబ్ 81 ఉర్సు వేడుకలు మంగళవారం రాత్రితో ముగిశాయి. ఈ ముగింపు వేడుకలో పలువురు నాయకులు పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా టీపీసీసీ సభ్యుడు సీహెచ్.లక్ష్మీనారాయణరెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం మైనార్టీల సంక్షేమానికి కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తూమాటి వరప్రసాద్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, మాజీ ఎంపీపీ చింత కవితారాధారెడ్డి, డాక్టర్ మహ్మద్ అసిఫ్‌అలీ, మహ్మద్ ఇంతియాజ్‌అలీ వాస్సీ, మహ్మద్ ఫయాజ్‌అలీ, ఉర్సు నిర్వాహకులు ఉన్నారు.

సరైన నిర్ణయాలతోనే సత్ఫలితాలు

కోదాడ : విద్యార్థులు సరైన నిర్ణయాలు తీసుకుంటేనే సత్ఫలితాలు పొందవచ్చని, పరీక్షలంటే భయపడవద్దని హార్ట్ ఫుల్ నెస్ స్టేట్ కోఆర్డినేటర్ శివరామప్రసాద్ అన్నారు. కోదాడలోని కేఆర్‌ఆర్ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు మూడు రోజులుగా హెల్ప్ కార్యక్రమం నిర్వహించార. ఈ సందర్భంగా బుధవారం శిక్షణ ముగింపు కార్యక్రమంలో ఆయన విద్యార్థుల నుద్దేశించి మాట్లాడారు. కార్యక్రమంలో అధ్యాపకులు జి.లక్ష్మయ్య, పిచ్చిరెడ్డి, వెంకటరెడ్డి, వేముల వెంకటేశ్వర్లు, యాదగిరి, బల భీమరావు, నాగరాజు, రమేష్, శర్మ, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

ముక్కోటి ఏకాదశి వేడుకలను జయప్రదం చేయాలి

మఠంపల్లి : మట్టపల్లి క్షేత్రంలో ఈనెల 9, 10 తేదీల్లో జరిగే ముక్కోటి ఏకాదశి వేడుకలను జయప్రదం చేయాలని స్థానిక విశ్వబ్రాహ్మణ నిత్యాన్న సత్ర కమిటీ అధ్యక్షుడు బొడ్డుపల్లి సుందరయ్య కోరారు. బుధవారం స్థానిక అన్నదాన సత్రంలో నిర్వహించిన కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉత్సవాలకు వచ్చే తెలుగు రాష్ట్రాల భక్తులకు సత్రంలో అల్పాహారం, ఉచిత భోజన సౌకర్యం కల్పించనున్నట్లు తెలిపారు. ఈనెల 10న సత్రంలో విశ్వకర్మ, గాయత్రిమాతకు ప్రత్యేక పూజలు ఉంటాయని, విశ్వబ్రాహ్మణులు పాల్గొనాలని కోరారు. ఈ సమావేశంలో సత్రం కమిటీ ప్రధాన కార్యదర్శి తునికిపాటి జగన్నాథాచారి, కోశాధికారి కొండా త్రియంభకాచారి, సభ్యులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

మోతె : మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ (పీఆర్‌టీయూ) తెలంగాణ స్టేట్ నూతన సంవత్సర డైరీ, క్యాలెండర్‌ను బుధవారం మండల విద్యాధికారి కె.గోపాల్‌రావు ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ ఇటీవల ఉపాధ్యాయులుగా ఎంపికైన వారికి మోతె మండల పీఆర్‌టీయూ ఆధ్వర్యంలో ఉచితంగా సర్వీస్ పుస్తకాలు అందించినట్లు తెలిపారు. సంఘం జిల్లా అధ్యక్షుడు తంగెళ్ల జితేందర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు ఊట్కూరి వెంకటరెడ్డి, ప్రధాన కార్యదర్శి మడిపల్లి కిరణ్‌కుమార్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు కొత్తపల్లి రాంరెడ్డి, బండారు చంద్రారెడ్డి, లక్కపాక ప్రవీణ్‌కుమార్, ఎండీ మజీద్, కట్ట కృష్ణయ్య, కృష్ణారెడ్డి, వెంకటనారాయణ, పాల్గొన్నారు.

వైకుంఠ ఏకాదశికి ముస్తాబు

- ఉత్తరముఖద్వార దర్శనానికి ఏర్పాట్లు
- వేలాదిగా తరలిరానున్న భక్తులు

మునగాల : మండలంలోని బరాఖత్‌గూడెం శివారులో ఎంతో చరిత్ర కలిగిన స్వయంభూ వెలిసిన శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి వేడుకలను వైభవంగా నిర్వహించేందుకు ఆలయ కమిటీ సర్వం సిద్ధం చేస్తోంది. అయితే ఈ ఆలయంలో వేంకటేశ్వరస్వామి స్వయంగా దక్షిణ తలాపు ఉంచి ఉత్తరాభిముఖంగా దర్శనమిస్తారు. దీంతో తెలుగు రాష్ట్రాల్లో ఉత్తర ద్వార దర్శనం గల ఆలయంగా పేరు పొందింది. ఈ ఆలయ ప్రాంగణంలో వేంకటేశ్వరస్వామి, లక్ష్మీనరసింహస్వామి కొలువై ఉన్నందున ఈ ఆలయం భక్తుల పాలిట కొంగుబంగారంగా విరాజిల్లుతోంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అప్పటి జిల్లా కలెక్టర్ సురేంద్రమోహన్



ముస్తాబైన ఆలయం



పురాతన కోనేరు



ఉత్తరద్వార దర్శనానికి ఏర్పాటు చేసిన క్యూలైన్లు

ఆలయ చరిత్ర, విశిష్టత తెలుసుకొని ఆలయ అభివృద్ధి కోసం రూ.18 లక్షల నిధులు మంజూరు చేయించి జాతీయ రహదారి నుంచి ఆలయం వరకు సీసీ రోడ్డుతో పాటు ఆలయం చుట్టూ ప్రదక్షిణ చేసేందుకు సిమెంట్ రోడ్డు ఏర్పాటు చేయించారు. శుక్రవారం నిర్వహించే వైకుంఠ ఏకాదశి రోజున స్వామివారిని ఉత్తర ద్వార దర్శనం చేసుకునేందుకు వివిధ ప్రాంతాల నుంచి సుమారు పదివేల మంది భక్తులు హాజరు కానున్నట్లు ఆలయ కమిటీ తెలిపింది.

ఏర్పాట్లు పూర్తయ్యాయి



ఈనెల 10వ తేదీన శ్రీవేంకటేశ్వరస్వామి ఉత్తర ద్వార దర్శనానికి ఏర్పాట్లు పూర్తి చేశాం. తెలుగు రాష్ట్రాల నుంచి సుమారు పదివేల మంది భక్తులు హాజరవుతారని అంచనా వేసి క్యూలైన్లు ఏర్పాటు చేశాం. వేకువజామున నాలుగు గంటల నుంచి స్వామి వారి దర్శనం చేసుకునే వీలు కల్పిస్తున్నాం.

– పొలిశెట్టి శ్రీనివాస్, ఆలయ చైర్మన్

ఆలయ కమిటీకి సహకరించాలి



శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ నూతన కమిటీ దేవాలయ అభివృద్ధికి రాజకీయాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజల సహకారంతో కృషి చేస్తోంది. వైకుంఠ ఏకాదశి రోజున స్వామివారి ఉత్తర ద్వార దర్శనానికి వచ్చే భక్తులు ఆలయ కమిటీకి సహకరించి స్వామి వారి దర్శనాన్ని ప్రశాంతంగా చేసుకోవాలి.

– ఇనుగుర్తి వీరాచారి, ధర్మకర్త

ఆలయానికి వందేళ్ల చరిత్ర



బరాఖత్‌గూడెంలో శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయానికి వందేళ్ల చరిత్ర ఉంది. మాతాత, ముత్తాతల నుంచి ఇక్కడ పూజలు నిర్వహిస్తున్నాం. వైకుంఠ ఏకాదశి రోజున స్వామివారిని ఉత్తర ద్వార దర్శనం చేసుకునేందుకు తెలుగు రాష్ట్రాల నుంచి వేల సంఖ్యలో భక్తులు వస్తుంటారు.

– శ్రీనివాసాచార్యులు, ఆలయ ప్రధాన అర్చకుడు

మైనింగ్ భూములను పరిశీలించిన కలెక్టర్

మఠంపల్లి : మండలంలోని గుండ్లపల్లి రెవెన్యూ పరిధిలో కిష్టపట్టెలో ప్రభుత్వ మైనింగ్ భూములను సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ బుధవారం తనిఖీ చేశారు. గుండ్లపల్లి రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్ 170లో గల 322 ఎకరాల ప్రభుత్వ మైనింగ్ భూములను మండలంలోని నాగార్జున సిమెంట్స్ పరిశ్రమ వారు లీజుకు పొందేందుకు ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకున్నారని, ఆ భూములను జిల్లా మైనింగ్ అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించినట్లు మఠంపల్లి తహసీల్దార్ మంగా రాథోడ్ తెలిపారు. కలెక్టర్ వెంట హుజూర్‌నగర్ ఆర్డీఓ శ్రీనివాసులు, మైనింగ్ అధికారులు ఉన్నారు.

గోదాదేవికి నక్షత్ర హారతులు



శ్రీకోదండరామస్వామి ఆలయంలో గోదాదేవికి నక్షత్రహారతులు ఇస్తున్న మహిళలు

నడిగూడెం: ధనుర్మాసాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని శ్రీకోదండరామస్వామి ఆలయంలో బుధవారం మహిళలు గోదాదేవికి నక్షత్రహారతులు ఇచ్చి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. తిరుప్పావై, విష్ణు సహస్రనామాలు ఆలపించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు బొరిశెట్టి వెంకటరత్నం, కేవీఎస్ఎన్ గుప్తా, ఆలయ పూజారి శేషాభట్టార్ వరదాచార్యులు, విజయ, వందనపు సూర్యప్రకాశ్‌రావు, దివ్వెల శ్రీనివాసరావు, దయాకర్, మోహన్‌రావు, ఉపేందర్ పాల్గొన్నారు.

మా వాటా సాగు నీరు మాకివ్వండి

మోతె : ఎస్సారెస్పీ ఏనుబాముల 36 ఎల్ కాల్వ నుంచి మోతె మండలానికి రావాల్సిన తమ వాటా సాగు నీరు తమకు ఇవ్వాలని కిసాన్ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ ముదిరెడ్డి మధుసూదన్‌రెడ్డి అన్నారు. బుధవారం ఏనుబాముల 36 ఎల్ కాల్వను ఆయన సందర్శించి మాట్లాడారు. ఏనుబాముల 36 ఎల్ కాల్వ ద్వారా గత వారం రోజుల నుంచి మోతె, పెన్‌పహాడ్ మండలాలకు సాగు నీరు చేరుతుందని, కానీ మోతె మండలానికి రావాల్సిన సాగు నీటి వాటా పూర్తిగా రాకుండా పెన్‌పహాడ్ మండలానికి తరలిస్తున్నారని తెలిపారు. ఆయన వెంట రైతులు ఉన్నారు.



ఏనుబాములలో 36 ఎల్ కెనాల్‌లో వాటర్‌ను పరిశీలిస్తున్న మధుసూదన్‌రెడ్డి, రైతులు

రెండవరోజు కొనసాగిన పాదయాత్ర

నేరేడుచర్ల, గరిడేపల్లి : తెలంగాణ మలిదశ ఉద్యమకారులకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు నెరవేర్చాలని కోరుతూ తెలంగాణ ఉద్యమకారులు చేపట్టిన పాదయాత్ర బుధవారం రెండవ రోజు నేరేడుచర్ల, గరిడేపల్లి మండలంలో కొనసాగింది. ఈ సందర్భంగా తెలంగాణ మలి దశ ఉద్యమకారుల సంఘం జేఏసీ చైర్మన్ రాపోలు నవీన్‌కుమార్ మాట్లాడుతూ.. ఎన్నికల్లో రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీ మేరకు మలిదశ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలంతో ఇల్లు, నెలకు రూ. 25వేలు పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. హెల్త్ కార్డులు ఇవ్వాలని, రూ.10 లక్షల వరకు వైద్య సహాయం అందించాలన్నారు. హుజూర్‌నగర్ నియోజకవర్గంలోని ఫణిగిరి వద్ద నిర్మించిన 2100 గృహాల్లో అర్హత కలిగి ఉద్యమకారులకు ఇళ్లు ఇవ్వాలన్నారు. బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధనుంజయనాయుడు ఇంజమూరి రాజేష్, పెరుమళ్ల సతీష్, నాగార్జున, చిలకబాబు, వెంకట్, సైదులు, శ్రవణ్, రఫీ, హరిబాబు, మీరా, జానీ, అంజయ్య, రామయ్య, రాంసైదులు, ధనయ్యగౌడ్, పోకల వెంకటేశ్వర్లు, పిడమర్తి అంజి, లింగస్వామి, హుస్సేన్, సతీష్, హరిబాబు, నాగార్జున, శోభ, ఇంతియాజ్, తదితరులు పాల్గొన్నారు.



గరిడేపల్లిలో పాదయాత్ర చేస్తున్న మలిదశ ఉద్యమకారులు

రామారావు జీవితం ఆదర్శనీయం



రామారావు స్మారకస్థూపం వద్ద నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు

మునగాల : తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు అమరజీవి బహుదొడ్డి రామారావు జీవితం నేటితరానికి ఆదర్శనీయమని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు ములకలపల్లి రాములు అన్నారు. రామారావు 21వ వర్ధంతి సందర్భంగా బుధవారం మునగాల మండలంలోని కొక్కిరేణిలో ఆయన స్మారకస్థూపం వద్ద ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సీపీఎం గ్రామ శాఖ అధ్యక్షుడు నందిగామ సైదులు అధ్యక్షతన జరిగిన వర్ధంతి సభలో రాములు మాట్లాడారు. రామారావు రైతు సంఘం డివిజన్ అధ్యక్షుడిగా, సింగిల్ విండో చైర్మన్‌గా, సర్పంచ్‌గా, ప్రజాప్రతినిధిగా పనిచేసి కొక్కిరేణి గ్రామాభివృద్ధికి కృషి చేయారని కొనియాడారు. కార్యక్రమంలో సీపీఎం సీనియర్ నాయకుడు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, పార్టీ మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు, జిల్లా కమిటీ సభ్యుడు మిట్టగణుపుల ముత్యాలు, మండల కమిటీ సభ్యులు వట్టెపు సైదులు, చందా చంద్రయ్య, రేఖ లింగయ్య, నాయకులు రావులపెంట వెంకన్న రావులపెంట బ్రహ్మం, నిడిగొండ శంభయ్య, ములకలపల్లి సైదులు, హుస్సేన్, గురుమూర్తి, నాగరాజు, చినసైదులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన



హుజూర్‌నగర్‌రూరల్ : బూరుగడ్డలో సీసీ రోడ్డు పనులు ప్రారంభిస్తున్న కాంగ్రెస్ నాయకులు



గరిడేపల్లి : సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న మాజీ ఎంపీపీ ఆశారమేష్

హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలోని బూరుగడ్డలో ముదిరాజ్ బజారు నుంచి దేవాలయం వరకు రూ.5 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు బుధవారం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అరుణ్‌కుమార్ దేశ్‌ముఖ్, మాజీ ఎంపీపీ గూడెపు శ్రీనివాస్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సహకారంతో గ్రామాల్లో వీధులన్నింటినీ సీసీ రోడ్లుగా మార్చేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు ఎరగాని భిక్షం, నాగయ్య, వెంకన్న, నరసింహారావు, గురువయ్య, గోపి, వీరబాబు, శేఖర్, లింగయ్య, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

లక్కవరంలో..

మండలంలోని లక్కవరంలో ఎన్ఆర్‌ఈజీఎస్ నిధులు రూ.5లక్షలతో చేపట్టిన సీసీ డ్రెయినేజీ నిర్మాణ పనులను బుధవారం కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు చవగాని సైదులుగౌడ్, మాజీ సర్పంచ్ చామకూరి గురుపాదంగౌడ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాయకులు చామకూరి మధుగౌడ్, మేరిగ రామయ్య, కొత్తపల్లి జార్జి, సీతయ్య, శాంతయ్య, చందర్‌రావు, నాగరాజు, వెంకటేశ్వర్లు, శివ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

గరిడేపల్లి : గ్రామాల అభివృద్ధేప్రభుత్వ లక్ష్యమని మాజీ ఎంపీపీ కటికం ఆషారమేష్ అన్నారు. బుధవారం మండలంలోని పానుగోడు గ్రామంలో ఉపాధి హామీ నిధులతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు. నేలపట్ల వెంకటేశ్వర్లు, భద్రయ్య, గోపయ్య, హుస్సేన్, వెంకన్న, ప్రభాకర్, గురుస్వామి, రెడ్డిపల్లి సైదులు, సైదులు తదితరులు పాల్గొన్నారు.



మోతె : పశువుల కొట్టం నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎంపీడీఓ

పశువుల కొట్టాల నిర్మాణానికి శంకుస్థాపన

మోతె : మండలంలోని హుస్సేన్‌బాద్ గ్రామంలో ఉపాధి హామి పథకం ద్వారా మంజూరైన పశువుల కొట్టాల నిర్మాణానికి బుధవారం మోతె మండల అభివృద్ధి అధికారి ఆంజనేయులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కీసర సంతోష్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ఏపీఓ నగేష్, గ్రామ కార్యదర్శి సౌమ్య, ఫీల్డ్ అసిస్టెంట్ గజ్జి శ్యామ్, టెక్నికల్ అసిస్టెంట్, ఈసీ, నాయకులు నిమ్మరబోయిన లింగయ్య, వీరభద్రారెడ్డి, ఆరే ఆంధ్రారెడ్డి, వల్లాల సైదులు, కుందూరు ఉపేందర్‌రెడ్డి, వెన్న వెంకటరెడ్డి, లెనిన్‌రెడ్డి, కాటిపెల్లి సురేష్, జక్కుల వెంకన్న, వీరారెడ్డి, నాగిరెడ్డి, సత్తిరెడ్డి పాల్గొన్నారు.

దాడికి యత్నించిన వారిపై కేసు నమోదు

కోదాడరూరల్ : ఇంట్లో ఒంటరిగా ఉన్న వ్యక్తిపై దాడికి యత్నించిన వారిపై కోదాడ రూరల్ పోలీసులు కేసు నమోదు చేశారు. కోదాడ మండలం తొగర్రాయి గ్రామానికి చెందిన బి. ధనలక్ష్మి పండ్ల వ్యాపారం చేస్తోంది. ఆమె భర్తకు ఆరోగ్యం బాగోలేకపోవడంతో గుడిబండకు చెందిన గోపితో ఆటోలో గ్రామాలు తిరుగుతూ పండ్లు విక్రయిస్తోంది. ఈ క్రమంలో ఇద్దరి మధ్య సన్నిహిత సంబంధం ఏర్పడింది. ఇది గమనించిన ధనలక్ష్మి భర్త ముత్తయ్య పద్ధతి మార్చుకోవాలని ఆమెను హెచ్చరించాడు. ఈ విషయాన్ని ధనలక్ష్మి గోపికి చెప్పింది. దీంతో ముత్తయ్యను బెదిరించాలని గోపి తొగర్రాయికి చెందిన వీరబాబు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని జగ్గయ్యపేటకు చెందిన నాగరాజు పురమాయించాడు. వారు ఇంట్లో ఉన్న ముత్తయ్యను కొడుతుండగా కేకలు వేయడంతో అక్కడి నుంచి పరారయ్యారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు కోదాడ రూరల్ పోలీసులను తెలిపారు. అయితే ముత్తయ్య అడ్డు తొలగించుకునేందుకు ధనలక్ష్మి, గోపి కలిసి వీరబాబు, నాగరాజుకు రూ.50వేల సుపారీ ఇచ్చినట్లు స్థానికులు చర్చించుకుంటున్నారు.

కనుల పండువగా వేణుగోపాలస్వామి శోభాయాత్ర



శోభాయాత్రకు మహిళల మంగళ హారతులు



శోభాయాత్రలో ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు, మహిళలు

హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్‌లోని శ్రీ వేణుగోపాల సీతారామచంద్ర స్వామి వారి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాల సందర్భంగా బుధవారం స్వామి, అమ్మవార్ల శోభా యాత్ర కనుల పండువగా సాగింది. తొమ్మిది రకాల ఇత్తడి వాహనాలపై దేవతా మూర్తులు, అమ్మవార్లను అందంగా అలంకరించి విద్యుత్ కాంతులు, 108 కాగడాల వెలుగుల్లో ఊరేగించారు. వాహన శ్రేణిలో ముందు పల్లకిలో విశ్వక్సేనుడు బయలుదేరాడు. తర్వాత చిన్న పెద్ద గరుడ వాహనాలపై సీతారామచంద్రస్వామి, వేణుగోపాల స్వామి, కల్పవృక్ష వాహనంపై గోదాదేవి, హనుమత్ వాహనంపై శిఖర పెరుమాళ్లు, అశ్వ వాహనంపై నమాల్వార్లు, చిలుక వాహనంపై పెరియాల్వార్లు, గజ వాహనంపై హనుమంతుడు అధిష్టించగా దేవతా మూర్తులను పట్టు వస్త్రాలు, పూలమాలలతో అలంకరించి మంగళవాయిద్యాలు, మహిళల కోలాట నృత్యాల నడుమ ఊరేగించారు. శోభాయాత్రకు మహిళలు హారతులతో స్వాగతం పలికారు. పాత బస్టాండ్ వద్ద అర్చకులు ఎదుర్కోలు మహోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ఈఓ గుజ్జుల కొండారెడ్డి, అభివృద్ధి మండలి సభ్యులు జి. రమేష్, నందయ్య, సూర్య ప్రకాష్ రావు, ఎస్ఎస్ఆర్, నాయకులు యరగాని నాగన్న, కోతి సంపత్‌రెడ్డి, తన్నీరు మల్లికార్జున్, దొంతగాని శ్రీనివాస్, హరిబాబు, అమర్‌నాథ్‌రెడ్డి, వై. పిచ్చయ్య, మహిళా భక్తులు పద్మ, భారతమ్మ, పిచ్చమ్మ, వెన్న పద్మ, అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి

- సైబర్ క్రైం డీఎస్పీ శ్రీనివాస్

నేరేడుచర్ల : సైబర్ మోసాలపై విద్యార్థులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సైబర్ క్రైం డీఎస్పీ ఎస్.శ్రీనివాస్ కోరారు. బుధవారం నేరేడుచర్లలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు సైబర్ నేరాలు, డ్రగ్స్ నివారణపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సైబర్ నేరగాళ్లు సెల్ ఫోన్లకు వివిధ రకాల ఆశలు చూపుతూ మెసేజీలు పంపుతుంటారని, తెలియని లింక్‌లను క్లిక్ చేయవద్దన్నారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి సన్మార్గంలో పయనించాలన్నారు. కార్యక్రమంలో హుజూర్‌నగర్ సీఐ చరమందరాజు, ఎస్‌ఐ రవీందర్‌నాయక్, కళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ వెంకటరమణ ఉన్నారు.



నేరేడుచర్ల : అవగాహన సదస్సులో మాట్లాడుతున్న డీఎస్పీ శ్రీనివాస్

సైబర్ నేరాలపై అవగాహన

నడిగూడెం : జిల్లా ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్ ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని పాఠశాలలో విద్యార్థులకు బుధవారం సైబర్ నేరాలు, గంజాయి డ్రగ్స్, రోడ్డు ప్రమాదాల నివారణపై స్థానిక ఎస్సై అజయ్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు, యువత ఇంటర్‌నెట్‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. సైబర్ మోసల బారిన పడొద్దన్నారు. బ్యాంక్ ఖాతా, ఏటీఎం కార్డు, ఓటీపీ వివరాలు ఇతరులకు తెలపవద్దన్నారు. సైబర్ మోసాలపై 1930 టోల్‌ఫ్రీ నంబర్‌కు ఫిర్యాదు చేయాలన్నారు.

డిజిటల్ మోసాలపై జాగ్రత్తగా ఉండాలి

చిలుకూరు : డిజిటల్ మోసాల పట్ల విద్యార్థులు జాగ్రత్తగా ఉండాలని ఎస్‌ఐ సురభి రాంబాబుగౌడ్ సూచించారు. బుధవారం చిలుకూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సైబర్ నేరాల నివారణపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..సైబర్ మోసాలకు గురైతే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నా రు. ఏఎస్‌ఐ వెంకటేశ్వర్లు, హెచ్ఎం కరుణాకర్‌రెడ్డి, ఉపాధ్యాయులు, పోలీసులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రోడ్డు భద్రత నియమాలు తెలుసుకోవాలి

హుజూర్‌నగర్ : విద్యార్థులు రోడ్డు భద్రత నియమాలు తెలుసుకోవాలని కోదాడ ఎంవీఐలు జిలానీ, శ్రీనివాసరెడ్డి అన్నారు. జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల సందర్భంగా బుధవారం పట్టణంలోని గ్రీన్‌ఉడ్, ఎండీఆర్ స్కూల్‌లో విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించి మాట్లాడారు. రోడ్డు భద్రత నియమాలు పాటించకపోవడంతో తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. కార్యక్రమంలో పాఠశాలల హెచ్ఎంలు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన

మునగాల : రోడ్డు ప్రమాదాల పట్ల వాహనదారులు, ప్రజలు జాగ్రత్తలు పాటించాలని మునగాల ఎస్‌ఐ బి.ప్రవీణ్‌కుమార్ కోరారు. రోడ్డు భద్రతా వారోత్సవాల సందర్భంగా బుధవారం రాత్రి మండల కేంద్రంలోని గణపవరం క్రాస్ రోడ్డులో వాహనదారులు, ప్రజలకు ఆయన అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ మాట్లాడుతూ.. హెల్మెట్ లేకుండా బైక్ నడపకూడదని సూచించారు. సీటుబెల్ట్ పెట్టుకొని కారు డ్రైవ్ చేయాలన్నారు. ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపకూడదన్నారు. తహసీల్దార్ వి.ఆంజనేయులు, ఎంపీడీఓ కె.రమేష్‌దీనదయాళ్, సీపీఎం నాయకులు దేవరం వెంకటరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు గంధం సైదులు, పోలీసు సిబ్బంది, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

12 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

హుజూర్‌నగర్ (చింతలపాలెం): అక్రమంగా తరలిస్తున్న, నిల్వ ఉంచిన 12 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని బుధవారం పోలీసులు పట్టుకుని ముగ్గురిపై కేసు నమోదు చేశారు. ఎస్‌ఐ అంతిరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. చింతలపాలెం మండల కేంద్రానికి లాలాసాహెబ్ బైక్‌పై రెండు క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తుండగా చింతలపాలెం వద్ద పోలీసులు పట్టుకున్నారు. అతడిని విచారించగా ఆ బియ్యాన్ని శోభనాద్రిగూడెం వద్ద గల కోళ్ల ఫాంకు తరలిస్తున్నట్లు తెలిపాడు. అతడిచ్చిన సమాచారం మేరకు కోళ్లఫాం వద్ద తనిఖీ చేయగా అక్కడ నిల్వ ఉంచిన సుమారు 10 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టుబడ్డాయి. కోళ్లఫాం యజమానులు మిరియాల రమేష్, షేక్ జాన్‌సైదాతో పాటు లాలా సాహెబ్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

విజిలెన్స్ అధికారుల దాడులు

నడిగూడెం: నడిగూడెం మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో బుధవారం విద్యుత్ శాఖ విజిలెన్స్ అధికారులు దాడులు చేశారు. అక్రమంగా విద్యుత్ వినియోగిస్తున్న 80 మందిపై కేసులు నమోదు చేసినట్లు ఏఈ సైదయ్య తెలిపారు.

సంక్షిప్త సమాచారం

ఫుట్‌పాత్‌లపై దుకాణాలను తొలగించాలి

హుజూర్‌నగర్ : పట్టణంలోని మెయిన్ రోడ్డుకు ఇరు వైపులా డ్రైన్‌పై, మూలమలుపుల్లో, ఫుట్‌పాత్‌లపై ఏర్పాటు చేసిన వివిధ రకాల దుకాణాలను, డబ్బా కొట్లను స్వచ్ఛందంగా తొలగించాలని మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరెడ్డి బుధవారం ఒక ప్రకటనలో కోరారు. లేదంటే బలవంతంగా తొలగించాల్సి ఉంటుందని ఆయన హెచ్చరించారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్ ఎల్‌టీ -5 వైర్ లైన్ లాగుతున్నందున గురువారం విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని విద్యుత్ ఏఈ రాంప్రసాద్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని ఎన్‌జీవోస్ కాలనీ, గాంధీ పార్క్, పీర్ల కొట్టం, సాయిబాబా గుడి ప్రాంతాల్లో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు తెలిపారు.

బైకులు ఢీకొని ఇరువురికి గాయాలు

హుజూర్‌నగర్ : రెండు బైకులు ఢీకొని ఇరువురికి గాయాలైన సంఘటన హుజూర్‌నగర్‌లో బుధవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణంలోని ఎన్‌జీఓస్ కాలనీలో రెండు బైకులు ఢీ కొన్నాయి. ఈ సంఘటనలో గోపిచారి, లక్ష్మీనర్సింహాకు గాయాలయ్యాయి. వారిని స్థానిక ఏరియా హాస్పిటల్‌కు తరలించారు. ప్రాథమిక చికిత్స అనంతరం వారిని సూర్యాపేట ఆస్పత్రికి రిఫర్ చేసినట్లు వైద్య సిబ్బంది తెలిపారు.

కొనసాగుతున్న సూపర్ చెక్ సర్వే

నడిగూడెం : ఇందిరమ్మ ఇళ్ల సర్వేలో భాగంగా నడిగూడెం మండలంలో సూపర్ చెక్ సర్వే కొనసాగుతోంది. బుధవారం తెల్లబల్లి గ్రామంలో ఎంపీడీఓ ఇమామ్ సూపర్ చెక్ సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా దరఖాస్తుదారుల వివరాలను యాప్‌లో నమోదు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి లక్ష్మీప్రవళిక, సిబ్బంది పాల్గొన్నారు.

ఎల్– 36 ఎత్తిపోతల పథకం పరిశీలన

నడిగూడెం : మండలంలోని సాగర్ ఎడమ కాల్వకు అనుసంధానంగా ఉన్న ఎల్– 36 ఎత్తిపోతల పథకం నీటి సామర్థ్యాన్ని పెంచాలని కేశవాపురం, తుమ్మలపల్లి, కరివిరాల గ్రామాల రైతులు ఇటీవల రాష్ట్ర నీటి పారు సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఎల్– 36 ఎత్తిపోతల పథకాన్ని పలు చోట్ల మేజర్, మైనర్ కాల్వలను ఏఈ బల్గూరి దుర్గయ్య బుధవారం పరిశీలించారు. ఆయన వెంట రైతులు ఉన్నారు.

నేడు ముగ్గుల పోటీలు

కోదాడరూరల్ : పట్టణంలోని శ్రీమన్నారాయణ కాలనీలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని గురువారం జయవరపు పరమేశ్వరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు ఫౌండేషన్ చైర్మన్ నరేందర్ బుధవారం ఒకక ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నం ఒంటిగంట నుంచి ముగ్గుల పోటీలు ప్రారంభం అవుతాయని, ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి చేతుల మీదుగా బహుమతుల ప్రదానం ఉంటుందని తెలిపారు.

ఇందిరమ్మ ఇళ్లకు కేటాయించాలని వినతి

మునగాల : మండలంలో ఉన్న ప్రభుత్వ భూములు, గ్రామకంఠం భూములను సర్వే చేయించి అర్హులైన నిరుపేదలకు కేటయించి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని నర్సింహాపురంనకు చెందిన సామాజిక ఉద్యమకారుడు డాక్టర్ వేమూరి సత్యనారాయణ కోరారు. ఈమేరకు బుధవారం మునగాలలో తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేసి మాట్లాడారు. నరసింహాపురంలో గతంలో ఇందిరమ్మ ఇళ్లకు కేటాయించిన స్థలంలో మిగులు భూమిని సర్వే చేయించి అర్హులైన నిరుపేదలకు ఇవ్వాలని కోరారు.

రైతాంగానికి ఇచ్చిన హామీలను అమలు చేయాలి

గరిడేపల్లి : రైతాంగానికి ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షుడు పోటు లక్ష్మయ్య, జిల్లా నాయకుడు మేకల కనకరావు అన్నారు. రైతుల సమస్యలు పరిష్కరించకపోవడంపై బుధవారం మండలంలోని వెలిదండ గ్రామంలో ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. కార్యక్రమంలో మాశెట్టి అంజయ్య, చనగాని పెద్ద సాంబయ్య, పర్వతాలు, చామకూరి వెంకటయ్య, బ్రహ్మయ్య, సూరయ్య, నాగేశ్వరరావు, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌ఐకి కాంగ్రెస్ నాయకుల సత్కారం

మునగాల : మునగాల ఎస్‌ఐ బి.ప్రవీణ్‌కుమార్‌ను బుధవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొప్పుల జైపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జైపాల్ రెడ్డి మాట్లాడుతూ.. ఎస్‌ఐ పలు దొంగతనాల కేసులు చేదించడం, గంజాయి పట్టివేత, డ్రగ్స్ నిర్మూలనకు కృషి చేస్తున్నారని తెలిపారు. పార్టీ నియోజకవర్గ నాయకులు పందిరి నాగిరెడ్డి, మండల నాయకుడు గంధం సైదులు, ఎంఎస్‌రావు పాల్గొన్నారు.